# ఘనంగా ద్రావిడ విశ్వవిద్యాలయం 25వ వ్యవస్థాపక (సిల్వర్ జూబ్లీ) దినోత్సవ వేడుకలు

**తేది:20.10.2022**

ద్రావిడ విశ్వవిద్యాలయం ఏర్పాటు చేసి 25 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా సిల్వర్ జూబ్లీ వేడుకలను ఘనంగా చేపట్టారు. 20వ తేదీ వర్శిటీ వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకుని వర్శిటీ ఎమ్.ఎస్.సుబ్బులక్ష్మి ఆడిటోరియంలో నాలుగు రాష్ట్రాలకు సంబంధించి "ద్రావిడ సాహిత్యం మరియు సంస్కృతులపై ప్రత్యేక ఉపన్యాసాలు" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలుగు నుండి అనంతరం ఎస్.కె.యూనివర్శిటీ రిటైర్డ్ ప్రొఫెసర్ ఆచార్య రాచపాళెం చంద్రశేఖరరెడ్డి, తమిళం నుండి తమిళనాడు రాష్ట్ర ప్రభుత్వ పాఠశాల విద్యాశాఖ జాయింట్ డైరెక్టర్, కన్నడ నుండి కువెంపు భాషా భారతి ప్రాధికార అధ్యక్షులు డా.అజక్కల గిరీష్ భట్, మళయాళం నుండి కేరళ ఫోక్‌లోర్ అకాడమీ ఛైర్మన్ ఓ.ఎస్.ఉన్నిక్రిష్ణన్‌లు పాల్గొని ఉపన్యసించారు.

ఈ సందర్భంగా వర్శిటీ వైస్-ఛాన్సలర్ ఆచార్య తుమ్మల రామకృష్ణ గారు మాట్లాడుతూ... తెలుగు 11వ శతాబ్దం నుండి వచ్చిందని అందరు అనుకుంటున్నారని అయితే ఐదారు శతాబ్దం ముందే ఒక బెజవాడ శాసనం, అద్దంకి శాసనం వంటివి చేస్తే ఎంత పురాతనమైనదో అర్థమవుతుందన్నారు. కన్నడ, తమిళ లిపి సైతం ఐదారు శతాబ్దంలోనే వచ్చిందన్నారు. అదేవిధంగా అనంతరం ఇతర ద్రావిడ భాషలు రావడం, సాహిత్య సృజన జరగడం, దాని ద్వారా మానవ ప్రపంచం ఒక కాలం నుంచి ఇంకో కాలానికి ఒక జాతి సంతరించుకున్నటువంటి గొప్ప జ్ఞానాన్ని ఇంకో తరానికి అందించేటువంటి వారసత్వం భాష ద్వారా జరిగిందన్నారు. సాహిత్యానికి ఎన్ని నిర్వచనాలైనా చెప్పవచ్చని, ఏ నిర్వచనానికి సాహిత్యం లొంగదన్నారు. ఒక నిర్వచనం సర్వం అయితే ఇన్ని నిర్వచనాలు పుట్టుకురావని అన్నారు. సమగ్రంగా సాహిత్యం అన్నప్పుడు మనం చలనంలో ఉన్నటువంటి సమాజం.. సమాజంలో ఉన్నటువంటి మనుషులు వారి రాగద్వేషాలు, కష్టాలు, సుఖాలు, దు:ఖాలు, కన్నీళ్ళు అన్నీ అక్షర రూపమైతే అది వాఙ్మయం కావచ్చు, సాహిత్యం కావచ్చు, కథ, నవల వంటివి మరొకటి కావచ్చని అన్నారు. ఇవన్నీ జీవిత వ్యాఖ్యానాలే అని అన్నారు. మన సంస్కృతి అంటే జీవన విధానం, కట్టుబొట్టు, ఆచారాలు, పద్ధతులు అంటూ మనం ఏర్పాటు చేసుకున్నామని.. మనిషి భూమి మీదకు రాకముందు ఇవన్నీ ఏమీ లేవన్నారు. తదనంతరం మనిషి అభివృద్ధి చెందాయని.. ఈ క్రమంలోనే మనిషి ఆటవిక స్థితి నుంచి మధ్యయుగం నుంచి నాగరిక స్థితికి ఎదిగి ఈ స్థాయికి ఎదిగారన్నారు. కావున భాషను, సాహిత్యాన్ని, సంస్కృతిని మనం మరచిపోకూడదన్నారు.

కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత ఆచార్య రాచపాళెం చంద్రశేఖరరెడ్డి గారు మార్క్సిస్ట్ దృక్కోణం నుంచి తెలుగు సాహిత్యాన్ని విస్తృతంగా వివరించారు. గతి తార్కిక చారిత్రక భౌతిక వాదం సైద్ధాంతిక ధోరణితో ద్రావిడ సంస్కృతిని విశ్లేషించారు.

తమిళ సంస్కృతిపై మాట్లాడిన తమిళనాడు రాష్ట్ర ప్రభుత్వ పాఠశాల విద్యాశాఖ జాయింట్ డైరెక్టర్ డా.పొన్ కుమార్ గారు ప్రపంచ ద్రావిడ సంస్కృతుల మధ్య గల సంబంధాన్ని వివరించారు.

కువెంపు భాషా భారతి ప్రాధికార సంస్థ ఛైర్మన్ అజక్కల గిరీష్ భట్ ద్రావిడ భాసల సాహిత్యాలు ఒక భాష నుండి మరొక భాషలోకిని అనువాదాలు విరివిగా జరిగినప్పుడే సంస్కృతి వినిమయం మూలాలను గుర్తించడానికి సాధ్యమవుతుందని వివరించారు.

ప్రముఖ మలయాళ చలనచిత్ర గీత రచయిత, కేరల రాష్ట్ర ఉత్తమ గీత రచయిత అవార్డు గ్రహీత ఓ.ఎస్.ఉన్ని క్రిష్ణన్ మాట్లాడుతూ.. పంబా నది ప్రవాహంలోని లయ, పాడైనిలో సంగీతం, నృత్యం వీటన్నిటికి ఆధ్యాత్మిక సమ్మేళనం ఎవరికైనా ప్రేరణను కలిగిస్తాయని అన్నారు.

అనంతరం ఉపన్యాసకులను ద్రావిడ విశ్వవిద్యాలయం తరపున వర్శిటీ వైస్-ఛాన్సలర్ ఆచార్య తుమ్మల రామకృష్ణ, రెక్టార్ ఆచార్య టి.అనురాధ, రిజిస్ట్రార్ డా.ఎ.కె.వేణుగోపాల్ రెడ్డిలు ఘనంగా సన్మానించారు.

అనంతరం తమిళం నుండి నా సుబ్బురెడ్డియార్ ట్రస్టు వారు "కుయిల్ పాట్టు" పుస్తకాన్ని వర్శిటీకి ప్రాజెక్టుగా అనువాదానికి ఇవ్వగా వాటిని పుస్తక రూపంలో కన్నడ, తుళు, మలయాళం, తెలుగు భాషల్లో అనువదించి విడుదల చేశారు.

అదేవిధంగా ప్రతిఏటా తమిళ విద్యార్థుల్లో అత్యుత్తమ మార్కులు సాధించిన ఒక్క విద్యార్థికి ప్రతి సంవత్సరం రూ.10వేలు రిటైర్డ్ ఐఏఎస్ డా.ఎస్.చెల్లప్ప గారు అందజేసే చెక్కును ఈ ఏడు విద్యార్థిని మంజులకు అందజేశారు.

అనంతరం వర్శిటీ మాజీ వీసీ ఆచార్య కంకణాల రత్నయ్య, మాజీ రిజిస్ట్రార్లు ఆచార్య పి.రాజశేఖరరెడ్డి, ఆచార్య సి.వరదరాజులు నాయుడు, ఎన్.హేమాక్షి ఆచారి, ఆచార్య బి.తిరుపతిరావు, ఆచార్య ఎన్.సుశీల, డా.ఎన్.మాధవనాయుడులకు వర్శిటీ తరపున ఘనంగా సన్మానించారు.

సాయంత్రం 5 గంటల నుండి వర్శిటీ విద్యార్థులు, సిబ్బందిచే సాంస్కృతి కార్యక్రమాలు చేపట్టగా అందర్నీ అలరించాయి.

ఈ కార్యక్రమంలో వర్శిటీ పీఠాధిపతులు, శాఖాధిపతులు, బోధన, బోధనేతర సిబ్బంది, పరిశోధక విద్యార్థులు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## సిల్వర్ జూబ్లీ స్టడీ పార్కు ప్రారంభం

ద్రావిడ విశ్వవిద్యాలయం 25 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా వర్శిటీలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. సిల్వర్ జూబ్లీ సందర్భంగా వర్శిటీ ప్రాంగణం లోటస్ పాండ్ పక్కన 'సిల్వర్ జూబ్లీ స్టడీ పార్కు'ను వర్శిటీ వైస్-ఛాన్సలర్ ఆచార్య తుమ్మల రామకృష్ణ, రిజిస్ట్రార్ డా.ఎ.కె.వేణుగోపాల్ రెడ్డిలు ప్రారంభించారు. ఈ పార్కులో వర్శిటీ విద్యార్థినీ విద్యార్థులు కొంత సమయం చదుకునేందుకు అనువుగా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వర్శిటీ ఇంజనీర్ కె.అనిల్ కుమార్ రెడ్డి, బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

**- డా.పి.మురళీకృష్ణారెడ్డి, పిఆర్ఓ, ద్రావిడ విశ్వవిద్యాలయం, కుప్పం**


DRAVIDIAN UNIVERSITY
DRAVIDIAN UNIVERSITY
welcome


DRAVIDIAN UNIVERSITY
DRAVIDIAN UNIVERSITY


DRAVIDIAN UNIVERSITY





